సాక్షి
శ్రీకాకుళం
ఆదివారం । 12 । మే । 2024



ముగిసిన ప్రచారం

శ్రీకాకుళం అర్బన్: సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి శని వారం సాయంత్రం 6 గంటలకు తెర పడింది. ఎన్నికల ప్రచారం ముగియడంతో ఇప్పుడంతా నిశ్శబ్ద వాతావ రణం నెలకొంది. ఈనెల 13వ తేదీన ఎన్నికల రోజు కావ డంతో ఆ రోజు కోసం ప్రజలంతా వేచి చూస్తున్నారు.

టీడీపీ కోడ్ ఉల్లంఘన

టెక్కలి: టీడీపీ నాయకులు యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘిం చే చర్యలకు పాల్పడుతున్నారు. టీడీపీ మేనిఫెస్టో పథ కాలతో కూడిన ఓటరు స్లిప్పులను పంచుతూ కోడ్ ఉల్లంఘిస్తున్నారు. ఈ నెల 13న జరగనున్న పోలిం గ్‌కు సంబంధించి టెక్కలి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు ఓటర్లకు స్లిప్పులు పంచుతున్నారు. అయితే టీడీపీ మేనిఫెస్టో పథకాలను ముద్రించిన స్లిప్పులను ఓటర్లకు పంచుతున్నారు. దీనిపై ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

'వెబ్‌కాస్టింగ్ తప్పనిసరి'

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఎన్నికల్లో వెబ్ కాస్టింగ్ పక్కాగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ పేర్కొన్నా రు. జీపీఎస్, వెబ్ కాస్టింగ్ పరిశీలకులతో కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో దాదాపు 75 శాతం పోలింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ ద్వారా కవర్ చేసినట్లు చెప్పారు. ఫిర్యాదుల పరిశీలనకు వెబ్ కాస్టింగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో రెం డు కెమెరాలు ఉంటాయన్నారు.

ఆయుష్షు పెంచిన ఆపద్బాంధవుడు



- కిడ్నీ రోగులకు ఆపద్బాంధవుడిగా వైఎస్ జగన్
- బాధితులకు ఆపన్న హస్తం
- రూ.700కోట్లతో భారీ మంచినీటి పథకం నిర్మాణం
- పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రం ఏర్పాటు



రూ.700కోట్లతో మంచినీటి పథకం

కిడ్నీ రోగుల కోసం వంద కిలోమీటర్ల దూరం నుంచి వంశధారను ఉద్దానం పల్లెలకు తీసుకువచ్చారు. బాధితుల కోసం పలాసలోనే కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కట్టి వైద్యులను నియమించారు. వ్యాధిగ్ర స్తులకు నెలకు ఏకంగా రూ.10వేలు పింఛన్ ఇస్తున్నారు. వ్యాధి నిర్ధా రణ పరీక్షలు పల్లెపల్లెనా నిర్వహిస్తున్నారు. వైఎస్ జగన్ తప్ప ఇంకె వరైనా ఇంత ప్రేమ చూపించగలరా అని సగటు ఉద్దానం వాసు లంతా ఆలోచిస్తున్నారు. అన్నీ నేనే మొదలుపెట్టాను.. అన్నింటికీ శంకుస్థాపన చేశాను.. అని మాయ మాటలు చెప్పే చంద్రబాబు ఎక్కడ..? పనులు చేసి చూపించే వైఎస్ జగన్ ఎక్కడ అని బేరీజు వేసుకుంటు న్నారు. లేని గొప్పలు చెప్పుకునే నాయకు డికి.. పనులు చేసే నాయకుడికి తేడా ఇదేనని చెప్పుకుంటున్నారు.



సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం :

కిడ్నీ వ్యాధి.. దశాబ్దాలుగా ఉద్దానం ఉసురు తీస్తున్న మహమ్మారి ఇది. ఇచ్ఛాపు రం, పలాస నియోజకవర్గాలను ఇన్నేళ్లుగా ఈ వ్యాధి వణికిస్తుంటే.. ఇక్కడ అత్యధిక కాలం అధికారంలో ఉన్న టీడీపీ నాయకులు చూడడం తప్ప ఏమీ చేయలేకపోయారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చేంత వరకు ఉద్దానం వాసులకు హామీలు తప్ప పనులు చేసే నాయకుడే కనిపించలేదు. ఈ రాకాసి బారి నుంచి బాధితులు బయటపడేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంది. శుద్ధ జలాలు పల్లెల చెంతకు వెళ్లేలా రూ. 700కోట్లతో ఉద్దానం మంచినీటి పథకాన్ని నిర్మించింది. రోగు లను ఆర్థికంగా ఆదుకునేందుకు రూ.10వేలు పింఛన్ అం దిస్తోంది. డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చి సేవలు అందిస్తోంది. మరోవైపు పరిశోధనలు చేసేం దుకు, మెరుగైన వైద్యం అందించేందుకు కిడ్నీ రీసెర్చ్, మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిం చింది.

దయనీయ పరిస్థితులు

ఒక అంచనా ప్రకారం జిల్లాలో 112 గ్రామాలు కిడ్నీ వ్యాధి బారిన పడి బాధపడుతున్నాయి. ఇప్పటికే 15వేల మంది చనిపోయినట్టుగా అంచనా. ప్రస్తు తం మరో 20వేల మంది వరకు కిడ్నీ సమస్యతో బాధపడుతున్నట్టుగా తెలుస్తోంది. వీరంతా గతం లో డయాలసిస్ కోసం విశాఖ వెళ్లాల్సి వచ్చేది. రవాణా, వైద్యం ఖర్చులు తలకుమించిన భారంగా మారేవి. ఎంతోమంది డబ్బుల్లేక, వైద్యం చేసుకోలేక ప్రాణాలను కోల్పోయారు.

ఆపద్బాంధవుడిగా జగన్

పాదయాత్ర ద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దా నం కిడ్నీ వ్యాధిగ్రస్తుల కష్టాలు తెలుసుకున్నారు. వారి వెతలు చూసి చలించిపోయారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేల పిం ఛను, ఆ వ్యాధి మూలాలు తెలుసుకునేందుకు రీసెర్చ్ సెంటర్, రోగులకు దగ్గరలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లలోనే ఆ పను లన్నీ పూర్తి చేశారు. కరోనా ఇబ్బందులతో కొంత ఆల స్యమైనా పరిస్థితులు సద్దుమణిగాక యుద్ధ ప్రాతిపది కన పనులు పూర్తి చేశారు.

కిడ్నీ రోగులకు సేవలు

- పలాస కిడ్నీ ఆస్పత్రిలో చికిత్సలు జరుగుతు న్నాయి. డాక్టర్ పద్మజ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తుండగా ఆరుగురు చికిత్స అంద జేస్తున్నారు. ఓపీ 50-60 వరకు నమోదవుతోంది.
- కిడ్నీ రోగులకు అండగా ఉండేందుకు పింఛను పెంచారు. అప్పటివరకు రూ. 3,500ఉన్న పింఛ న్‌ను రూ. 10వేలకు పెంచారు.
- 5పైబడి సీరం క్రియేటినైన్ ఉన్న వారికి రూ.5వేలు, డయాలసిస్ రోగులకు రూ. 10వేల పింఛను ఇస్తున్నారు.
- ప్రస్తుతం టెక్కలి, పలాస, సోంపేట, కవిటి, హరి పురం ఆస్పత్రుల్లో డయాలసిస్ సెంటర్లు ఉన్నాయి.



వ్యాధిమూలాలు తెలుసుకునే క్రమంలో ఇక్కడి భూగర్భ జలాలపై అనుమానా లు రావడంతో హిరమండలం నుంచి శుద్ధమైన జలాలను ఇక్క డకు తీసుకువస్తున్నారు. రూ. 700కోట్లతో భారీ మంచినీటి పథ కాన్ని వైఎస్ జగన్ ప్రభుత్వం నిర్మించింది. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని ఏడు మండలా లతో పాటు పాతపట్నం నియోజక వర్గం మెళియాపుట్టి ప్రజలకు శుద్ధజలం అందించేందుకు పనులు చేపట్టింది. 2051 కు ఉండే జనాభాను అంచనా వేసి, ప్రతి వ్యక్తికి 100లీటర్ల నీటిని అందించేందుకు ప్రాజెక్టు రూపకల్పన చేశారు.

- హిరమండలం రిజర్వాయర్ నుంచి ఇచ్ఛా పురం వరకు నీరు తరలించేందుకు 1047కిలోమీ టర్ల పొడవున భూగర్భ పైపులైన్ వేశారు.
- 530మీటర్ల మేర హిరమండలం రిజర్వాయర్ వద్ద అప్రోచ్ వంతెన నిర్మించారు.
- హిరమండలం రిజ ర్వాయర్ వద్ద 33మీటర్ల లోతు నుంచి 148మీటర్ల ఎత్తు వరకు వాటర్ పంపింగ్ చేస్తారు. దానికోసం 1300హెచ్‌పీ గల మూడు పంపు సెట్‌లను ఏర్పా టు చేశారు. అందులో రెండు వర్కింగ్‌లో ఉం డగా, ఒకటి స్టాండ్‌బైగా ఉంటుంది. దానికోసం ఇంటాక్ వెల్ పంప్ హౌస్ నిర్మాణం చేశారు.
- ప్రతి రోజూ 22గంటలు పంపింగ్ చేసే సామర్థ్యం తో రెండు భారీ మోటార్లతో పాటు విద్యుత్ సరఫరా చేసేందుకు 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశారు.
- ఎగుడు, దిగుడు కొండలు, మైదాన ప్రాంతాలు దాటుకుని 32కిలోమీటర్ల దూరంలో ఉన్న మెళి యాపుట్టి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్(శుద్ధి కేం ద్రం)కు నీరు చేరేలా పనులు చేపట్టారు.
- కొరసవాడ వద్ద 2000కిలో లీటర్ల ట్యాంకర్, మెళి యాపుట్టి వద్ద 84ఎంఎల్‌డీ సామర్థ్యం గల నీటి శుద్ధి ట్యాంకుల నిర్మాణం చేపట్టారు.
- అక్కడ ఏర్పాటుచేసిన శుద్ధి కేంద్రంలో నీటిని శుద్ధి చేయడానికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఫిల్టర్‌బెడ్‌ల కేంద్రాన్ని ఏర్పాటుచేశారు.
- నీటి తరలింపు మార్గంలో వంశధార నది ఉండటం తో నదీ గర్భంలో దాదాపు అరకిలోమీటర్ మేర పైపు లైన్ నిర్మాణం చేపట్టారు. కొన్నిచోట్ల కొండ లను తొలిచి 79మీటర్ల ఎత్తుకు, ఆపై 50మీటర్ల దిగువకు, మళ్లీ 147మీటర్ల ఎత్తున ఉండే కొండ పైకి, మళ్లీ దిగువకు పైపు లైన్ నిర్మించారు.



- 63 మెషీన్లతో 68 పడకలపై డయాలసిస్ అందిస్తు న్నారు.
- టీడీపీ హయాంలో డయాలసిస్ రోగులకు 20రకాల మందులే అందుబాటులో ఉండేవి. ఇప్పుడు 37రకాల మందులను అందుబాటులో ఉంచారు.
- కిడ్నీ రోగులకు వైద్య పరీక్షల కోసం సెమీ ఆటో ఎనలైజర్స్, ఎలక్ట్రోలైట్ ఎనలైజర్స్, యూరిన్ ఎనలైజర్స్‌ను ఉద్దానం పరిధిలో ఉన్న 29ల్యాబ్ లలో అందుబాటులో ఉంచారు.
- టీడీపీ హయాంలో జిల్లాలో నెఫ్రాలజీ విభాగమే లేదు. ఈ ప్రభుత్వం వచ్చాక శ్రీకాకుళం జీజీహె చ్‌లో నెఫ్రాలజీ విభాగాన్ని ఏర్పాటు చేసి ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించారు. వీరు ప్రతి శనివారం పలాస సీహెచ్‌సీకి వెళ్లి రోగులకు వైద్యం అందిస్తున్నారు.

నిన్నెందుకు నమ్మాలి బాబు



శ్రీకాకుళంను స్మార్ట్ సిటీ చేస్తామని చంద్రబాబు చెప్పారు.. చేశారా..? లేదు.

జిల్లాలో కొత్తగా పారిశ్రామిక నగరం ఏర్పాటు చేస్తామని బాబు చెప్పారు.. చేశారా..? లేదు.

పైడిభీమవరంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేస్తామన్నారు. చేశారా? లేదు..

భావనపాడు, కళింగపట్నంలో పోర్టులు నిర్మిస్తామన్నారు. నిర్మించారా? లేదు..

జిల్లాలో ఎయిర్‌పోర్టు కడతామన్నారు. కట్టారా? లేదు.

జిల్లాలో ఫుడ్‌పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. చేశారా? లేదు.

వంశధార, నాగావళి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. చేశారా? లేదు.

తేలి నీలాపురంలో పక్షుల సంరక్షణ కేంద్రం, బౌద్ధ కట్టడాలు, శ్రీకూర్మం, అరసవల్లి, బారువ బీచ్‌లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. చేశారా..? లేదు.

మరి నిన్నెందుకు నమ్మాలి బాబు.. అంటూ శ్రీకాకుళం ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారంలో ఉండగా హామీలతో కాలం గడిపేసి, జన్మభూమి కమిటీలతో పేదలపై జులుం ప్రదర్శించిన చంద్రబాబుకు ఓటు అడిగే అర్హత లేదని అంటున్నారు.

- అధికారంలో ఉన్నంత కాలం అకృత్యాలు చేసిన చంద్రబాబు
- ఒక్క హామీని కూడా నిలబెట్టుకోని టీడీపీ అధినేత
- జిల్లాను కనీసం పట్టించుకోని పరిస్థితి
- జన్మభూమి కమిటీలతో పేద ప్రజలపై జులుం



సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం :

టీడీపీ నాయకులు ఏనాడూ ఒక్క హామీని నిల బెట్టుకోలేదు. ఒక్క కుటుం బాన్ని కూడా ఆదుకోలేదు. అవినీతి లేకుండా ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదు. అధికారంలో ఉన్న న్నాళ్లు కేవలం అవినీతి చేయడమే పనిగా పెట్టు కున్నారు. ఇప్పుడు మళ్లీ జనాలను మోసగించేం దుకు సిద్ధమైపోయారు. చంద్రబాబు పాలన లో శంకుస్థాపనలు, శిలాఫలకాలే తప్ప పనులు చేసిన దాఖలాల్లేవు. కానీ వైఎస్ జగన్ చెప్పిన పనులను చెప్పినట్టుగా పూర్తి చేసి చూపించారు. పేదల ఇంటికి పాలకులతో పాటు అధికారులనూ పంపించారు. ప్రభుత్వ బడికి గౌరవాన్ని తీసుకువచ్చారు. అన్నదా తలను వడ్డీ వ్యాపారుల నుంచి కాపాడారు. పింఛన్ దారుల ఆత్మగౌరవం దెబ్బ తి నకుండా ఇంటికే పిం ఛన్ పంపించారు. పేదల రేషన్ కోసం ఎవరి ఇంటి ముందు లైను కట్టాల్సిన అవసరం లేకుండా వీధికే వాహనాన్ని పంపించారు.

చంద్రబాబు హయామంతా అక్రమాలే

- చంద్రబాబు హయాంలో ప్రజాస్వామ్యం అనే పదాన్ని జనం సాక్షిగా వెక్కిరించారు. సంక్షేమం ప్రజలకు అందకుండా సొంత మనుషులతో అ డ్డుగోడ కట్టారు. ఈ గోడకు జన్మభూమి కమిటీ అని పేరు పెట్టారు. జనం డబ్బు జనాలకు చేర డానికి వీరు పెత్తనం చెలాయించారు.
- 2015-16లో విద్యుత్ చార్జీలు పెంచారు. 8లక్షల మందికి నెలకి రూ. 2కోట్లపైన భారం మోపారు.
- 2015లో ఆస్తి పన్ను కూడా పెంచారు. 20 శాతం నుంచి 150 శాతం వరకు పన్ను పెంపు చేశారు.
- ఆర్టీసీ చార్జీల విషయంలో కూడా బాబు హయాంలో బాదుడే జరిగింది
- జన్మభూమి కమిటీ సభ్యులు కక్షగట్టి జిల్లాలో 74,194మంది పింఛన్లను అన్యాయంగా తొల గించారు.
- రైతులకు రుణమాఫీ చేస్తామని నిలువునా దగా చేశారు.
- డ్వాక్రా సంఘాలను కూడా అలాగే మోసం చేశారు. గత ఎన్నికలకు ముందు పసుపు కుం కుం పేరుతో దగా చేయాలని చూసినా అక్కచెల్లె మ్మలు ఓటుతో సమాధానం చెప్పారు.
- భావనపాడు పోర్టు పేరిట అక్రమాలు చేయడా నికి తెగ ప్రయత్నించారు.
- శ్రీకాకుళంలో రూ. 150కోట్లతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని, నగరంలో మురుగు సమస్య నిర్మూలించేందుకు రూ. 119కోట్లతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని చెప్పారు గానీ చేయలేదు.
- నరసన్నపేటలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి హామీ ఇచ్చి వదిలేశారు.
- కిడ్నీ బాధితులను అసలు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పుడు అన్నీ తామే మొద లుపెట్టామని మాయ మాటలు చెబుతున్నారు.
- టీడీపీ హయాంలో కొత్త పరిశ్రమలు రాలేదు సరికదా జిల్లాలో ఉన్న ఫెర్రో అల్లాయిస్, జ్యూట్ పరిశ్రమలు, గ్రానైట్ పరిశ్రమలు తది తర 20 పరిశ్రమల వరకు మూతపడ్డాయి.
- వంశధార ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. సగం పనులు కూడా పూర్తి చేయలేకపోయారు.
- ఆఫ్‌షోర్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. అదీ లేదు.
- 2015, 2016, 2017, 2018 సంవత్సరాలకు సంబంధించి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వ కుండా మోసం చేశారు.

రూ.1,17,000 పట్టివేత

ఇచ్ఛాపురం: ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్ పోస్టు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న రూ.1,17,000 నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు ఆర్‌ఓ సుదర్శన్ దొర తెలిపారు. డొంకూరు గ్రామానికి ఎం.భాస్కరరావు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా నగదు తీసుకెళ్తుండడంతో సీజ్ చేసి ఎన్నికల అధికారికి అప్పగించినట్లు తెలిపారు.



'మౌలిక సదుపాయాలపై దృష్టి'

శ్రీకాకుళం పాతబస్టాండ్: పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్‌లో పోల్ డే మేనేజ్‌మెంట్‌పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలైన తాగు నీరు, లైటింగ్, పీడబ్ల్యూడీ ఓటర్లకు సదుపాయాలు, జనరేటర్, తదితరమైనవి చూడాలన్నారు. ఈవీఎంల పైన దృష్టి సారించాలని, ఈవీఎంలు పనిచేయక పోయి నా వెంటనే సెక్టార్ అధికారులను సంప్రదించి వేరొక ఈవీఎంలు తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని తెలి పారు. సెక్టార్ అధికారుల వద్ద ఈవీఎంలు రిజర్వ్‌లో ఉం టాయన్నారు. జీపీఎస్ వ్యవస్థ ద్వారా వాహనాల సమా చారాన్ని తెలుసుకోవాలన్నారు. సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్, ఎంసీసీ నోడల్ అధికారి సీపీఓ లక్ష్మీప్రసన్న, ఈవీఎంలు నోడల్ అధికారి కె.సుధ, ఏపీఎంఐపీ డీడీ శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్న సాంకేతిక సిబ్బంది

టెక్కలి: టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వెబ్ కాస్టిం గ్ కంట్రోల్ రూమ్‌ను శనివారం ఏర్పాటు చేశారు. ఈ నెల 13న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు సంబంధించి నియోజకవర్గంలో 271 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల్లో ప్రతి కదలికను తెలుసుకునేందుకు వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

కాళింగులను అవమానించిన టీడీపీ!



కాళింగ సామాజిక వర్గాన్ని చులకన పరిచేలా మాట్లాడుతున్న వీడియో క్లిప్ చిత్రం

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సామాజిక వర్గాన్ని ఉద్దేశిస్తూ టీడీపీ ఎంపీ అభ్యర్థి రామ్మోహన్‌నాయుడు సమక్షంలో శ్రీకాకుళం రూరల్‌కు చెందిన టీడీపీ నాయకుడు నీచంగా మాట్లాడారు. ఎన్నికల ప్రచార సభలో అందరి ముందూ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారాన్ని లేపాయి. తమను కించ పరిచేలా ఉన్నాయని కాళింగ సామాజిక వర్గానికి చెందిన వారు మండిపడుతున్నారు. సోషల్ మీడియాలోనే టీడీపీ నేతపై ధ్వజమెత్తుతున్నారు.

వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్

ఎచ్చెర్ల క్యాంపస్: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, ఐఐటీ తిరుపతి ఆర్వీ అసోసియేషన్ గ్లోబల్ సివిల్ ఇంజినీరింగ్ కన్సల్టేషన్ సంస్థతో విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌కు ఒప్పందం కుదుర్చుకున్నట్లు శ్రీకాకుళం ఆర్‌జీయూకేటీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకట గోపాల ధన బాలాజీ తెలిపారు. ఈ మేరకు ఎస్ఎంపురం క్యాంపస్ నుంచి శనివారం ప్రకటన విడుదల చేశారు. చాన్సలర్ ప్రొఫెసర్ కేసీ రెడ్డి, వైస్ చాన్సలర్ విజయ్ కుమార్‌ల సమక్షంలో నూజివీడులో తిరుపతి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణతో కూడిన బృందంతో ఒప్పందం జరిగిందని పేర్కొన్నారు. ఇంటర్న్‌షిప్‌లో వేతనంతో కూడిన నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కాలానుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్య కల్పన లక్ష్యంగా కృషి చేయనున్నట్లు వివరించారు.

1728 మద్యం బాటిళ్ల పట్టివేత

మెళియాపుట్టి: పట్టుపురం సమీపంలో శనివారం టెక్కలి సెబ్ స్టేషన్ సీఐ జీఎస్ రాజశేఖర్ తన సిబ్బందితో నిర్వహించిన తనిఖీల్లో ఒడిషాకు చెందిన 1728 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ఆటో డ్రైవర్, యజమాని నాగవంశం లక్ష్మణరావు, తాడే షణ్ముఖరావులుపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు. అడిషనల్ ఎస్పీ గంగాధరం ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ కె.గణేష్, పలాస డీటీఎఫ్ సీఐ పి.రామచంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నందిగాం: మండలంలోని మద్దిలివానిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నందిగాం గణేష్ కాలనీకి చెందిన రాజాపు బలరాం(80) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బలరాం కొంత కాలంలో మతి స్థిమితం లేకుండా ఉన్నాడు. శనివారం వేకువజామున నందిగాం నుంచి టెక్కలి వైపు జాతీయ రహదారి గుండా నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి శవపంచనామా నిమిత్తం తరలించారు. బలరాంకు భార్య నారాయణమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్దకుమారుడు ప్రకాశరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ అమీర్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.4 లక్షల విలువైన గడ్డికుప్పలు దగ్ధం

- టీడీపీ నాయకులపై ఫిర్యాదు


కోటబొమ్మాళి: కోటబొమ్మాళి రైతుబజార్ సమీపంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో పోతాభక్తుల కొండలరావు, గోపిలకు చెందిన రెండు గడ్డికుప్పలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న కోటబొమ్మాళి అగ్నిమాపక కేంద్రం ఎస్ఐ పి.ఆర్.రెడ్డి, సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. 70 ఎకరాల పొలానికి రెండు వరిగడ్డి కుప్పలు కాలి బూడిదయ్యాయని, రూ.నాలుగు లక్షల మేర నష్టపోయామని బాధితులు వాపోయారు. కాగా, ఘటనా స్థలానికి సమీపంలో టెక్కలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలూ ఎన్నికల ప్రచారం చేశారని, మందుగుండు తారాజువ్వలు పేల్చడంతో అగ్గిరవ్వలు ఎగిరి పడి ఈ ప్రమాదం సంభవించిందని, సమగ్ర విచారణ జరిపి టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోటబొమ్మాళి వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, ఎంపీటీసీ కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు కమ్మకట్టు విశ్వనాథరెడ్డి శనివారం టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్‌కమార్‌కు ఫిర్యాదుచేసారు. అనంతరం ఎంపీడీఓ ఎచ్చెర్ల పద్మజ విచారణ చేపట్టారు.

అక్కవరంలో బీరువా చోరీ

టెక్కలి రూరల్: మండలంలోని అక్కవరంలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన కుమ్మరి కృష్ణారావు ప్రతి రోజు తన ఇంటి మేడపై కుటుంబసభ్యులతో కలిసి పడుకునేవాడు. ఎప్పట్లాగే శుక్రవారం రాత్రి కూడా ఇంటిపై పడుకుని శనివారం ఉదయం లేచి కిందకు దిగేసరికి ఇంట్లో బీరువా కనిపించలేదు. చోరీ జరిగిందని గుర్తించి టెక్కలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం గ్రామ పరిసరాల్లో వెతకగా కొంతదూరంలో పొలంలో బీరువాను స్థానికులు గుర్తించారు. దుస్తులు చెల్లాచెదురుగా పడేసి బీరువాలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు వస్తువులు, 14 తులాల వెండి వస్తువులు పట్టుకుపోయారు. ఈ మేరకు పోలీసులు వివరాలు సేకరించారు.

అచ్చెన్న అడ్డాలో.. రక్తచరిత్ర

- కింజరాపు కుటుంబీకులకు వ్యతిరేకంగా పనిచేసినవారంతా కనుమరుగు
- అనేక మంది హత్యలకు గురైన వైనం
- కొందరికి సామాజిక, గ్రామ బహిష్కరణ
- మరికొందరిపై దౌర్జన్యాలు, దాడులు



సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం

- నిమ్మాడలో కింజరాపు కుటుంబానికి కాదని సర్పంచ్‌గా నామినేషన్ వేసిన కింజరాపు సూరయ్య... ఆయన ఇంటిలోనే హత్యకు గురయ్యారు.
- కింజరాపు కుటుంబీకులకు వ్యతిరేకంగా నిలిచిన ఎచ్చెర్ల సూర్యనారాయణను చిట్టయ్యవలస తోటలో హత్యకు గురయ్యారు.
- కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబీకులకు ఎమ్మెల్యేగా పోటీకి అడ్డుపడిన కింజరాపు భుజంగరావు (బుజ్జి) కత్తులతో హత్యకు గురయ్యారు.
- నిమ్మాడ రాజకీయంలో కొంచాడ బాలయ్య అనే వ్యక్తి శవమయ్యాడు.
- పిన్నింటిపేటలో రిగ్గింగ్‌కు అడ్డుపడిన కూన రామారావుని 1994లో డిసెంబర్ 3న కత్తితో పొడిచి చంపేశారు.
- కింజరాపు గణపతి కుమార్తె మేనకమ్మను మహిళ అని చూడకుండా విచక్షణా రహితంగా అక్కడే వివస్త్రను చేశారు.

ఇలా చెప్పుకుంటూ పోతే కింజరాపు ఎర్రన్నాయుడు, అచ్చెన్నాయుడుకు వ్యతిరేకంగా పనిచేసిన అనేక మంది హత్యలకు గురయ్యారు. వాటి వెనక ఎవరున్నారో చనిపోయిన వారి శత్రువులకు తెలియాలి. నిమ్మాడ రాజకీయమంటే అలాగే ఉంటుందనేది అందరి నోట మాట. తొలుత బెదిరింపులు..ఆ తర్వాత దౌర్జన్యాలు..అప్పటికీ లొంగకపోతే సామాజిక, గ్రామ బహిష్కరణలు..ఇంకా వినకపోతే దాడులు చేయడం నిమ్మాడలో పరిపాటిగా మారిపోయింది. ఏళ్ల క్రితం నుంచి 18 ఎకరాల రైతు మెండ రామ్మూర్తిని ఇబ్బంది పెడుతున్న విషయం ఇప్పటికీ కొనసాగుతోంది.

అచ్చెన్నపై నమోదైన కేసులు, ఫిర్యాదులు

- కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో సర్పంచ్ కింజరాపు గణేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద మూడో విడత పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అప్పట్లో హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న కింజరాపు అచ్చెన్నాయుడు, ఆయన అనుచరులు కింజరాపు హరిప్రసాద్, కింజరాపు కృష్ణ, కింజరాపు అచ్చెన్న, కింజరాపు దాముమోహన్, మెండ సత్యం తదితరులు ఈ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. గ్రామంలోని పాఠశాల ఆవరణలో పింఛన్ల పంపిణీ చేపట్టాలని పట్టుపట్టారు. ఈ నేపథ్యంలో ఘర్షణ చోటు చేసుకోవడంతో సర్పంచ్ గణేశ్వరరావు కుమార్తె మేనకపై కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు అనుచరులు దాడి చేసి అవమానపరచినట్లు ఆమె తండ్రి గణేశ్వరరావు కోటబొమ్మాళి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అచ్చెన్నాయుడిపై కేసులు నమోదు చేశారు.
- 2014 సార్వత్రిక ఎన్నికల్లో సంతబొమ్మాళి మండలం ఆకాశలక్కవరం గ్రామానికి ప్రచారానికి వెళ్లిన అచ్చెన్నాయుడును అడ్డుకున్న మహిళపై దారుణంగా విరుచుకుపడ్డారు. ఈ ఘటనపై నౌపడ పోలీస్‌స్టేషన్‌లో మహిళలు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. ఆ తరువాత వారిని బెదిరించి రాజీ ప్రయత్నాలు చేశారు.
- పోలాకిలో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఓ కానిస్టేబుల్‌పై అచ్చెన్నాయుడు దాడి చేసిన సంఘటనపై అప్పట్లో అచ్చెన్నాయుడిపై కేసు నమోదు చేశారు.
- 1995లో కాంగ్రెస్ మద్దతుదారులుపై అచ్చెన్న వీరంగం చేసి నిమ్మాడలో తన పినతండ్రి వరుసైన బుజ్జి అనే వ్యక్తిపై దాడి చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.
- కోటబొమ్మాళి మండలం సోడాం సమీపంలో ఓ పోలింగ్ కేంద్రం వద్ద మహిళా కానిస్టేబుల్‌పై అచ్చెన్నాయుడు దాడి చేసి, ఆ ఘటనను కప్పి పుచ్చేందుకు అధికారులను బెదిరించారు. ఈ కేసును కొట్టివేశారు.
- 2021 ఫిబ్రవరిలో నిమ్మాడలో కింజరాపు అప్పన్న అనే వ్యక్తి సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసేందుకు వెళ్లగా, అచ్చెన్నాయుడు సోదరుడు హరిప్రసాద్, ఆయన కుమారుడు సురేష్‌తో పాటు వారి అనుచరులు, టీడీపీ కార్యకర్తలంతా దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై బాధితుడు అప్పన్న కోటబొమ్మాళి ఎస్ఐ రవికుమార్‌కు ఫిర్యాదు చేశాడు.

అన్న కుమారుడిపైనా దౌర్జన్యం..

కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబీకులకు వరసకు అన్న కుమారుడైన కింజరాపు అప్పన్న టార్గెట్ అయ్యారు. అచ్చెన్నాయుడు మంత్రిగా ఉన్న సమయంలో అప్పన్నను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. అప్పన్న భార్య చంద్రకళ మెళియాపుట్టి కేజీబీవీలో హిందీ పండిట్‌గా పనిచేసేవారు. 2014లో మంత్రి అయ్యాక ఆమెను తొలగించారు. అచ్చెన్నాయుడు సోదరుడు హరిప్రసాద్ వద్ద 15 ఏళ్ల క్రితం రూ. 2లక్షలను అప్పన్న అప్పు తీసుకున్నాడు. ఆ మొత్తమంతా చెల్లించినప్పటికీ ముందుగా రాసుకున్న నోటు పత్రం ఈ రోజుకూ ఇవ్వలేదని అప్పన్న మొరపెట్టుకునే వస్తున్నారు. అదే అప్పన్న నిమ్మాడ సర్పంచ్ పదవికి నామినేషన్ వేస్తే అచ్చెన్నాయుడు సోదరుడు హరిప్రసాద్ తదితరులు దాడి కూడా చేశారు.

18,92,457 మంది ఓటర్లు.. 2358 పోలింగ్ కేంద్రాలు

- పోలింగ్‌కు సర్వం సిద్ధం
- కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్. చిత్రంలో ఎస్పీ రాధిక

శ్రీకాకుళం పాతబస్టాండ్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సర్వం సన్నద్ధం చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. ఈ నెల 13 ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనున్న పోలింగ్ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లపై ఎస్పీ జీఆర్ రాధిక, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హింసకు తావులేని, రీ పోలింగ్‌నకు అవకాశం ఇవ్వని ఎన్నికల కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు.

18,92,457 మంది ఓటర్లు

జిల్లాలో 8 నియోజకవర్గాల పరిధిలో 2358 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 18,92,457 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 9,29,859 మంది కాగా, స్త్రీలు 9,45,945 మంది ఉన్నారని, వీరిలో సర్వీస్ ఓటర్లు (సైనిక ఉద్యోగులు)16448 మంది, 85 ఏళ్లకు పైబడిన వారు 11,422, దివ్యాంగ ఓటర్లు 21,546 మంది ఉన్నట్లు చెప్పారు.

ఆదర్శ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో 31 పోలింగ్ కేంద్రాలను కేంద్రాలను ప్రత్యేకంగా సిద్ధం చేశామని, వీటిని ఆదర్శ (మోడల్) పోలింగ్ స్టేషన్లుగా పిలుస్తామని చెప్పారు. ఇవి కాకుండా యువత కోసం నాలుగు, మహిళల కోసం పింక్ స్టేషన్లు 8, దివ్యాంగుల కోసం రెండు పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసిన వాటిలో ఒక్కో ప్రత్యేకత ఉండేలా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 520

జిల్లాలో 2358 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, వాటిలో 298 ప్రాంతాల్లో 520 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.

1655 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

జిల్లాలో 70.18 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేసేందుకు ఏర్పాటు చేశామని, మొత్తం 1655 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ జరగనుందని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ ఉండేలా పూర్తి చర్యలు తీసుకున్నామన్నారు.

1000 వాహనాలు సిద్ధం

పోలీసుల బందోబస్తు మినహా ఈ ఎన్నికల కోసం 569 వివిధ రకాల వాహనాలు సిద్ధం చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. పోలీసు వాహనాలు కూడా కలిపితే 1000 వాహనాలు పోలింగ్‌లో భాగంగా ఉంటాయన్నారు.

రిసెప్షన్ కేంద్రంగా శివానీ ఇంజినీరింగ్ కాలేజీ

ఎచ్చెర్ల శివానీ ఇంజినీరింగ్ కళాశాలలో రిసెప్షన్‌కి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఈనెల 12న ఉదయం 7 గంటల నుంచే సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రిని అందజేస్తామన్నారు.

రోజంతా కంట్రోల్ రూమ్

పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు కూడా ఏవైనా సమస్యలు ఉంటే 18004256625 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపా రు. ఓటర్లకు సంబంధించిన సమాచారం కోసం 1950ను సంప్రదించవచ్చన్నారు. 36 కేంద్రాలు షాడో ఏరియాలో ఉన్నాయన్నారు.

ప్రచారాలు చేయరాదు

ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం పోలింగ్ తేదీకి 48 గంటల ముందు అనగా ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి ప్రచారం ఆపేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 12, 13 తేదీల్లో మద్యం అమ్మకాలు కూడా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. పత్రికల్లో రాజకీయ పార్టీల ప్రకటనలకు 48 గంటలకు ముందుగానే ఎంసీఎంసీ కమిటీ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఉదయం ఏడు గంటలకు పోలింగ్

ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. సాయంత్రం 6 గంటలు దాటినా క్యూలో ఉన్న ఓటర్లకు అవకాశం ఇస్తామన్నారు.

అశోక్.. నీది నీచ రాజకీయం

- పచ్చని పల్లెలో చిచ్చు పెడతావా
- ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌పై భగ్గుమన్న యాదవ సామాజికవర్గ నేతలు
- వైషమ్యాలు రెచ్చగొట్టడంపై మండిపాటు
- ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు

సోంపేట: పదేళ్ల అధికారంలో ఉన్నానని అహంకారాన్ని చూపించిన బెందాళం అశోక్‌పై యాదవ సామాజిక వర్గ నేతలు మండిపడ్డారు. తమ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిపై దాడికి తెగబడడాన్ని తీవ్రంగా ఖండించారు. యాదవ నేతను చులకనగా చూసి దగ్గరుండి దాడి చేయించడంపై దుమ్మెత్తిపోశారు. ఎమ్మెల్యేపై కేసు పెట్టి తీరాలని భీష్మించారు. మండలంలోని సందికొత్తూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులపై దగ్గరుండి దాడి చేయించిన స్థానిక ఎమ్మెల్యే బి.అశోక్‌పై కేసు నమోదు చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇచ్ఛాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తునరేంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. కర్తలిపాలెం ఉపసర్పంచ్ కొల్లి గోపయ్యపై జరిగిన దాడిని ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బారువలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశోక్ నీచ రాజకీయాల్లో భాగంగా పచ్చని పల్లెల్లో అల్లర్లు సృష్టించారని మండిపడ్డారు. కొల్లి గోపయ్యపై దాడి దారుణమని, అడ్డుకోవడానికి వెళ్లిన ఉలాల తిరుపతి, పోగల ఈశ్వరరావులను కూడా గాయపర్చడం తగదన్నారు. అశోక్‌కు ఓటర్లు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, కంచిలి పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రాందాస్, కాళ్ల సత్యం, కాళ్ల మనోజ్, మేరుగు తిరుపతిరెడ్డి, పార్టీ యాదవనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

సీఎం జగన్‌తోనే తూర్పుకాపుల అభివృద్ధి

- తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తూర్పుకాపులను అన్ని రకాలుగా గుర్తించి అభివృద్ధికి కృషి చేసింది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ హయాంలో తూర్పుకాపులకు జరిగిన లబ్ధిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు సుమారు 30లక్షల మంది తూర్పుకాపులు ఉన్నారని చెప్పారు. టీడీపీ హయాంలో తూర్పుకాపులకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. సామాజికంగ, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి జరిగింది వైఎస్సార్‌సీపీ హయాంలోనేనని స్పష్టం చేశారు. తూర్పుకాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి ఆదుకున్నారని తెలిపారు. తూర్పుకాపు సంక్షేమ భవన నిర్మాణాలకు స్థలాల్ని కేటాయించారని చెప్పారు. రాష్ట్రంలో తూర్పుకాపులకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి 7 ఎమ్మెల్యే స్థానాలు, 2 ఎంపీ స్థానాలకు అవకాశమిస్తే టీడీపీ కేవలం రెండు ఎమ్మెల్యే, ఒక ఎంపీ స్థానానికే అవకాశం కల్పించినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు తూర్పుకాపులంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే కళింగ కోమట్లకు గుర్తింపు

- కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు



శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే కళింగ కోమట్ల(వైశ్యుల)కు గుర్తింపు లభించిందని కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. నగరంలో శనివారం ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా కళింగవైశ్యుల కష్టాలను తెలుసుకుని కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి తనకు చైర్మన్ పదవి అప్పగించారని చెప్పారు. టీడీపీ హయాంలో కళింగవైశ్యులకు ఒక్క నామినేటెడ్ పదవి కూడా రాలేదని, రాజకీయంగా ఎదగనివ్వలేదని చెప్పారు. సీఎం జగన్ కళింగ కోమట్లను ఓబీసీ జాబితాలో చేర్పించేందుకు ఎన్‌సీబీసీకి సిఫారసు చేశారని గుర్తు చేశారు. తిరుపతిలో కళింగవైశ్యుల కోసం 20 సెంట్ల స్థలాన్ని మంగళం అనే గ్రామంలో ఇచ్చారని తెలిపారు. జీవో నెంబర్ 25 విడుదల చేసి కళింగ కోమట్లను బీసీల్లో చేర్చారని చెప్పారు. నగరంలో కళింగవైశ్యులు వ్యాపారాలు సజావుగా సాగించేందుకు పొట్టి శ్రీరాములు పెద్దమార్కెట్‌ను మంత్రి ధర్మాన ప్రసాదరావు అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. మరో పెద్ద మార్కెట్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిరుపేద కళింగ వైశ్యులకు సుమారు 9 వేల మందికి ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు వైఎస్సార్ చేయూత వంటి పథకాలతో లబ్ధి చేకూర్చారని చెప్పారు. సుడా చైర్మన్‌గా, ఏడుగురు డైరెక్టర్లుగా, పలాస ఏఎంసీ చైర్మన్‌గా అవకాశం ఇచ్చింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఒక్కటేనని పేర్కొన్నారు. జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

వైఎస్సార్ సీపీలో పలు కుటుంబాల చేరిక



కాశీబుగ్గ: పార్టీలో చేరిన వారితో మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని టీడీ, జనసేన పార్టీలకు చెందిన 60 మంది కార్యకర్తలు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ పలాస ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సీదిరి అప్పలరాజు వీరికి పార్టీ కండువాలు వేశారు. పార్టీలో చేరిన వారిలో పైల సాయి, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ అరుణ్, మామిడి ఈశ్వరరావు, అంకుల సారధి బెహరా, ఏనుగుతల సోమేష్, భాస్కరరావు, శివ, సాయి రెడ్డి, గౌతమ్, వంశీ, ఢిల్లీ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పురుషోత్తపురం రమణ, పైల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

- కొత్తూరు: మండలంలోని జోగిపాడు, ఉప్పరపేట, నేరడి గ్రామాలకు చెందిన 15 కుటుంబాల వారు శనివారం పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బంటు రాముడు, అన్నెపు కృష్ణారావు తదితరులు ఉన్నారు. వీరికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నేరడి సర్పంచ్ నక్క వెంకటరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు వజ్జి జ్ఞానేశ్వరరావు పాల్గొన్నారు.
- రణస్థలం: లావేరు మండలం తామాడ పంచాయతీ కొత్తరౌతుపేటలో 20 టీడీపీ కుటుంబాలు, బుడతవలస పంచాయతీ మెట్టవలస, నీలాపురం గ్రామాల్లో 10 టీడీపీ కుటుంబాలు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కప్పరెడ్డి అప్పారావు, పాట్నూరు శ్రీరాములు, బోనెల వెంకటరమణ, శ్రావణ్‌కుమార్, నేదురు కూర్మారావు, మజ్జి గౌరినాయుడు, మజ్జి సురేష్, పొట్టినాయుడు, మజ్జి గోవింద తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం రూరల్: మండలంలోని పెదగనగళ్లవానిపేట మాజీ సర్పంచ్ చీకటి గురుమూర్తి ఆధ్వర్యంలో శనివారం పెదపాడులోని మంత్రి ధర్మాన ప్రసాదరావు క్యాంపు కార్యాలయంలో చేరికలు జరిగాయి. గ్రామానికి చెందిన చోడుగల్లు కామయ్య, చూడగల్ల నాయుడు, గాడి ఎర్రయ్య, ఏరుపల్లి సత్యం, ఏరుపల్లి గురుమూర్తి, కొమర పోలీసు, గురుమూర్తి, గనగల్ల తోటయ్య, కామేష్, సీతారం, సింహాచలంతో పాటు మరో 30 మందికి మంత్రి ధర్మాన పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.

- శ్రీకాకుళం రూరల్: హయాతినగరంలో టీడీపీ, జనసేనలకు చెందిన పలువురు యువకులు వైఎస్సార్ సీపీకి మద్దతు తెలుపుతూ మంత్రి ధర్మాన ప్రసాదరావును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఆకుల సురేష్ ఆధ్వర్యంలో ఆకుల మణికంత, ఆకుల కృష్ణ, ఆకుల మోహన్, సంతోష్, ఈశ్వర్ తదితరులు పార్టీలో చేరారు.



రణస్థలం: వైఎస్సార్ సీపీలో చేరిన బుడతవలస టీడీపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కిరణ్



శ్రీకాకుళం రూరల్: పార్టీలో చేరిన పెదగనగళ్లపేట గ్రామస్తులతో మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం రూరల్: వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన, టీడీపీ యువకులతో మంత్రి ధర్మాన ప్రసాదరావు



రణస్థలం: పార్టీలో చేరిన తామాడ టీడీపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



కొత్తూరు: పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ